కలం నిఘా

WWW.KALAMNIGHA.COM


తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 27 మే 2025

సంపుటి: 15, సంచిక: 50, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు



వైరస్ సోకిన వారి సంఖ్య 1009కు చేరుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి

2

## ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు



వన్ నేషన్-వన్ ఎలక్షన్ సెమినార్‌లో పవన్ కళ్యాణ్

2లో..



# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

**28న విచారణకు రావాలని పిలుపు**

**ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నోటీసులు**

**ఏసీబీకి లిఖితపూర్వక సమాచారమిచ్చిన కేటీఆర్**

**స్పందించిన హరీశ్‌రావు, కవిత**

హైదరాబాద్ మే 26 (నిఘా న్యూస్):

మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ-కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత ..మిగతా 2లో

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని





**మనకు హాని కలిగించే చర్యలతోనే సరి**

**భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే**

**పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి**

**గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు**

గాంధీనగర్, మే 26 (నిఘా న్యూస్)

భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ. 24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో ..మిగతా 2లో



ఉగ్రస్థావరాలపై దాడి తర్వాతే

## పాక్‌కు సమాచారం

**ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ ఆరోపణలు**

**విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టత**

న్యూఢిల్లీ, మే 26 (నిఘా న్యూస్)

ఆపరేషన్ సిందూర్ దాడులు గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడింది. ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే ..మిగతా 2లో

గోదావరిలో 8 మంది

## యువకుల గల్లంతు



శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

ఘటనపై చర్యలకు ఆదేశించిన మంత్రి వాసంశెట్టి

2

## కొలిక్కి వచ్చిన తెలంగాణ కేబినెట్ విస్తరణ



**త్వరలోనే పీసీసీ కార్యవర్గ కూర్పు**

**మంత్రివర్గ విస్తరణకు కూడా రాహుల్ ఓకే**

**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి**

న్యూఢిల్లీ, మే 26 (నిఘా న్యూస్)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కావొస్తున్న ఇప్పటికీ ఇంకా కేబినెట్ విస్తరణ చేయలేదు. దీంతో పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే ..మిగతా 2లో

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్న కేసీఆర్

**20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం**

**మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్ మే 26 (నిఘా న్యూస్):

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ..మిగతా 2లో



ముంబయిలో

## భారీ వర్షాలు

**107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్!**

**31 వరకు భారీ వర్షాలు.. స్కూల్స్ బంద్!**

**ముంబయి, పుణేలో భారీ వర్షాలు- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**

న్యూఢిల్లీ, మే 26 (నిఘా న్యూస్)

నైరుతి రుతుపవనాలు సమయానికి కంటే ముందుగా రావడం వల్ల పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. శనివారం దిల్లీలో బీభత్సం సృష్టించగా, ఆదివారం అర్ధరాత్రి మహారాష్ట్రలో భారీగా వర్షపాతం నమోదైంది. మరోవైపు కేరళ, కర్ణాటకలో స్కూల్స్, కాలేజీలకు సెలవు ప్రకటించారు. ఇదిలా ఉండగా మే31 వరకు పలు రాష్ట్రాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. నైరుతి రుతుపవనాలు సమయం కంటే ముందుగా కేరళ తర్వాత మహారాష్ట్రకు చేరుకున్నాయి. 35సంవత్సరాల ..మిగతా 2లో



11 ఏళ్లుగా దేశంలో

## ‘అప్రకటిత ఎమర్జెన్సీ

**మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు**

**మోదీ ప్రభుత్వం ఏర్పడి మే 26 నాటికి 11 ఏళ్లు పూర్తి**

**ఈ క్రమంలో కాంగ్రెస్ విమర్శలు**

2

కాకాణి గోవర్ధన్‌రెడ్డికి

## 14 రోజుల రిమాండ్



**అక్రమ మైనింగ్ కేసు**

**తిరుపతి జిల్లాలోని వెంకటగిరి కోర్టుకు వైఎస్సార్సీపీ నేత**

**14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం**

2

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

**మొదటి పేజీ తరువాయి...**

వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్



ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## దేశంలో 1000 దాటిన
# కరోనా కేసులు

**న్యూఢిల్లీ, మే 26 (నిఘా న్యూస్)**

దేశంలో కరోనా వైరస్ చాపకింద నీరులా వ్యాపిస్తోంది. హాంకాంగ్, సింగపూర్ తర్వాత భారత్‌లోనూ కోవిడ్ సోకిన వారిన సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో వైరస్ సోకిన వారి సంఖ్య 1009కు చేరుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. కొత్తగా 752 కేసులు నమోదైనట్లు వెల్లడించింది. అలాగే, ప్రస్తుతం అత్యధికంగా కరోనా కేసులు ఉన్న రాష్ట్రాల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది. కేరళలో యాక్టివ్ కేసుల సంఖ్య 430కి పెరిగాయి. గత 24 గంటల్లో కేరళలో 335 కొత్త కేసులు నమోదు కావడం ఆందోళన కలిగించే అంశం.ఢిల్లీలోనూ కరోనా వేగంగా వ్యాప్తి చెందుతోంది. దేశ రాజధానిలో క్రియాశీల కేసులు ప్రస్తుతం 104 ఉన్నాయి. ఒకే వారంలో ఢిల్లీలో 99 మందికి కరోనా సోకినట్లు అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో 153 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదు కాగా, సోమవారం నాటికి 209కు యాక్టివ్ కరోనా కేసులు చేరుకున్నాయి. అలాగే, గుజరాత్ 83, కర్ణాటక 47, ఉత్తరప్రదేశ్ 15, బంగాల్ 12 నమోదయ్యాయి. అంతకుముందు థానెలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ కల్వా ఆస్పత్రిలో కరోనాతో చికిత్స పొందుతున్న 21 ఏళ్ల యువకుడు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొత్తగా కరోనా సోకిన వారిని విశ్లేషించగా రెండు కొత్త వేరియంట్లు %చీడీ.1.8.1, నాఖీ%.7ను గుర్తించారు. ఈ రెండు కొత్త వేరియంట్లపై ప్రపంచ ఆరోగ్య సంస్థపై కూడా స్పందించింది. ఈ రెండు కొత్త వేరియంట్లు తమ పరిశీలనలో ఉన్నట్లు పేర్కొంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. కరోనా కేసుల పెరుగుదలతో దేశంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ రేటు తక్కువగా ఉందని, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటోందని చెప్పింది. వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలోనే శనివారం కొవిడ్ పరిస్థితులపై కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పలు రాష్ట్రాలతో సమీక్ష నిర్వహించారు. ఇందులో కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక ఉన్నట్లు అధికరా వర్గాలు చెప్పాయి.

# ముంబయిలో భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి...**

తర్వాత రుతుపవనాలు ముందుగా రావడం ఇదే మొదటిసారి. దీంతో ముంబయి, పుణేలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి కురిసిన బారీ వర్షాల కారణంగా మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలు జలమయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం వెంటనే సహాయక చర్యలు చేప్టటింది. అయితే రానున్న కొద్ది గంటల్లో ముంబయిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అంచనా వేసింది. రాయ్‌గడ్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాలలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. భారీ నుంచి అతీ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ముంబయి, థానే, పాల్గర్, మరికొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ అమల్లో ఉంది. స్కూల్స్, కాలేజీలకు సెలవు మరోవైపు కర్ణాటకలో కూడా ఆదివారం మోస్తరు వర్షాలు కురిశాయి. దీంతో కర్ణాటకలోని తీర ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించారు. మరోవైపు వర్షాలు కారణంగా మైసూరు కొడుగు జిల్లాలో స్కూల్స్, కాలేజీలకు సెలవు ప్రకటించారు. మే 31 వరకు కర్ణాటకలోని పలు జిల్లాలో 50-60 కి.మీ. వేగంతో గాలులు వీస్తూ భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అటు కేరళలోనూ 11 జిల్లాలకు రెడ్ అల్టర్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో కేరళ ప్రభుత్వం త్రిస్సూర్, ఇడుక్కి, ఎర్నాకుళం, వయనాడ్, కాసర్ గోడ్ జిల్లాల్లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిది.

కేరళ, తమిళనాడు, మహేలో మే 29వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. కోస్తా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో రానున్న ఐదు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడి వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఛత్తీస్‌గఢ్, అండమాన్, నికోబార్ దీవుల్లో మే 27 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఒడిశా, ఝూరండ్, బంగాల్, సిక్కిం, బిహార్ రాష్ట్రాల్లో మే 31వరకు గంటకు 40-50కిలోమీటర్ల ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**

హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని, ఫార్ములా ఈ కేసుపై ఏసీబీకి లిఖితపూర్వక సమాచారమిచ్చా కేటీఆర్ తెలిపారు. కాగా ఫార్ములా ఈ కేసులో గతంలో కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆర్విందే కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి లను ఏసీబీ విచారించింది. మరో వైపు ఈడి సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది. రేవంత్ రెడ్డి నాయకుడిగా, పాలకుడిగా విఫలం అయ్యారు : రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారని, రాజకీయ కక్ష కోసం తహతహలాడుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జిషీట్‌లో సీఎం రేవంత్ పేరు వచ్చిందని, 24 గంటల క్రితమే ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలను రేవంత్ కలిశారని అన్నారు. ఇవాళ తనకు ఏసీబీ నుంచి నోటీసులు వచ్చాయని, మనీలాండరింగ్‌లో రేవంత్ ప్రమేయంపై బీజేపీ నుంచి ఒక్క మాట కూడా లేదని, రేవంత్ నాయకుడిగా, పాలకుడిగా విఫలం అయ్యారని తెలిపారు. సత్యమే విజయం సాధిస్తుంది : ఫార్ములా- ఈ రేసు కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. హరీశ్‌రావు ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార రాజకీయాలు ఆయన అభద్రతా భావానికి స్పష్టమైన సంకేతాలని చెప్పుకొచ్చారు. కల్పిత కేసులు న్యాయస్థానాల్లో నిలవవని, ప్రజా ఆమోదాన్ని పొందవని ఆయన అభిప్రాయపడ్డారు. కేటీఆర్‌కు అండగా నిలుస్తామని, సత్యమే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## 11 ఏళ్లుగా దేశంలో
# 'అప్రకటిత ఎమర్జెన్సీ

**న్యూఢిల్లీ, మే 26 (నిఘా న్యూస్)**

కేంద్రంలో మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చి మే26 నాటికి 11 ఏళ్లు పూర్తైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అప్రకటిత అత్యవసర పరిస్థితి 11ఏళ్లు పూర్తి చేసుకుందని ఎద్దేవా చేసింది. మోదీ 'అచ్ఛే దిన్' వాగ్దానం పీడకలగా మిగిలిపోయిందని విమర్శించింది.

**'ఇబ్బందుల్లో 140 కోట్ల దేశ ప్రజలు'**

గత 11ఏళ్లుగా 140 కోట్ల మంది ప్రజలు మోదీ పాలన వల్ల ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. "గత 11ఏళ్లలో ఇచ్చిన వాగ్దానాలేవి మోదీ సర్కార్ అమలు చేయలేదు. దేశాన్ని నాశనం చేసింది. 'అచ్ఛే దిన్' అనే వాగ్దానం ఇప్పుడు 'పీడకల'గా మారిపోయింది. యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేర్చలేదు. వాస్తవానికి కోట్లాది ఉద్యోగాలు పోయాయి. రైతులు ఆదాయం రెట్టింపు కాలేదు. పైగా రైతులు రబ్బరు బుల్లెట్లను ఎదుర్కోవలసి వచ్చింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు కాలేదు. వారికి దేశంలో భద్రతే లేదు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై భయంకరమైన దాడులు జరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ బాగాలేదు. ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుంది. నిరుద్యోగం పెరిగిపోయింది." అని ఖర్గే ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి...**

ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండిరగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడిరచారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండిరగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు.

## కాకాణి గోవర్ధన్‌రెడ్డికి
# 14 రోజుల రిమాండ్

**తిరుపతి, మే 26 (నిఘా న్యూస్)**

వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసులు తిరుపతి జిల్లాలోని వెంకటగిరి కోర్టులో హాజరుపరిచారు. ఈ క్రమంలో విచారించిన ధర్మాసనం 14 రోజులు రిమాండ్ విధించింది. అక్రమ మైనింగ్ వ్యవహారంలో కాకాణిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. భారీ పోలీసు బందోబస్తు మధ్య నెల్లూరు జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీ నుంచి కాకాణిని వెంకటగిరిలోని కోర్టుకు తరలించారు. తొమ్మిది పోలీసు వాహనాల్లో, ప్రత్యేక పోలీసు బలగాలు మధ్య వెంకటగిరికి తీసుకొచ్చారు. న్యాయమూర్తి ఎదుట కాకాణిని హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వైఎస్సార్సీపీ నేతలు: ముందుగా కాకాణిని నెల్లూరు నుంచి కోర్ట్‌కు తీసుకొచ్చే ముందు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు వైఎస్సార్సీపీ నాయకుడు ఆనం విజయ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య వచ్చారు. అనిల్ కుమార్ యాదవ్ తన అనుచరులని వెంటబెట్టుకొని కోర్టు ప్రాంగణంలోకి వచ్చారు.

# ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

**చెన్నై మే 26 (నిఘా న్యూస్):**

ఒకేదేశం ఒకే ఎన్నిక అవసరమని, దేశ ప్రగతి కి అది ఎంతగానో దోహద పడుతుందని జన సేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడడమే గాకుండా, భారీగా ప్రజాధనం వృధా అవుతోంద న్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో జరిగిన 'వన్ నేషన్-వన్ ఎల క్షన్' అనే సెమినార్‌కు ప్రత్యేక అతిథిగా హాజర య్యారు. ఈ సెమినార్‌లో పవన్ కళ్యాణ్ మాట్లా డుతూ.. తిరువల్లువర్, భారతియార్, ఎంజీఆర్ జీవించిన నేల తమిళనాడు.. తమిళనాడు సిద్ధుల భూమి. తమిళ దేవుడు మురుగన్ భూమి.. నేను తమిళనాడులో నివసించాను.. నేను చెన్నైలో పెరిగాను.. నేను తమిళనాడు వదిలి వెళ్ళిపోయినా, తమిళనాడు నన్ను వదిలి వెళ్ళలేదు అని అన్నారు. వేర్వేరు ఎన్నికలు నిర్వహించడం వల్ల భారత్ భారీ వ్యయాలను ఎదుర్కొంటోంది. ఎన్నికల కారణంగా, అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కావాల్సి వస్తుంది. ఒకే దేశం, ఒకే ఎన్నికతో దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది. ఒక దేశం, ఒక ఎన్నిక ఎన్నికల ఖర్చులను గణనీయంగా తగ్గించగలదని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి చాలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ప్రతిపక్ష పార్టీలు డబుల్ గేమ్ ఆడుతున్నాయి. కరుణానిధి ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను సమర్థించారు. కరుణానిధి జస్టిస్ ఫర్ ది హార్ట్‌లో ఒక దేశం, ఒక ఎన్నికల వ్యవస్థను సమర్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. కరుణానిధి మద్దతు ఇచ్చిన ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను స్టాలిన్ వ్యతిరేకించడం వింతగా ఉందన్నారు. అత్తగారు పగలగొడితే, అది మట్టి కుండ.. 'కోడలు పగలగొడితే బంగారు కుండ' అన్నట్లు-గా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు గెలిస్తే, వారు ఈవీఎంలకు మద్దతుగా మాట్లాడతారు. ప్రతిపక్ష పార్టీలు ఓడిపోతే, ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని గగ్గోలు పెడుతుంటారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తెలంగాణ మాజీ గవర్నర్, 'వన్ నేషన్-వన్ ఎలక్షన్ తమిళనాడు రాష్ట్ర కన్వీనర్ తమిళసై సౌందర రాజన్ నేతృత్వంలో ఈ సెమినార్ ఏర్పాటైంది.

## ఉగ్రస్థావరాలపై దాడి తర్వాతే
# పాక్‌కు సమాచారం

**మొదటి పేజీ తరువాయి...**

పాకిస్థాన్‌కు సమాచారం అందించామని తెలిపింది. ఈ మేరకు విదేశాంగశాఖకు చెందిన కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశం సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టతనిచ్చారు.

**'దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలి'**

"ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు సమాచారం అందించాం. అప్పటికే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో కూడా ప్రకటన విడుదలైంది. ఎంపీల బృందాలు ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో పర్యటిస్తున్నాయి. అందుకే దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలి" అని జైశంకర్ అభ్యర్థించారు.

ఆపరేషన్ సిందూర్ పాక్ దళాల విశ్వసనీయత, నైతికతను దెబ్బతీసిందని జైశంకర్ చెప్పారు. ఉగ్రవాదంపై భారత వైఖరిని మూడు దేశాల తప్ప మిగిలిన దేశాలు విమర్శించలేదని ఆయన పేర్కొన్నారు. భారత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసించాయని వెల్లడించారు. ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ కంటే ముందే పాక్ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రచారం చేయడం వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించినట్లు సీఎన్‌బీసీ-న్యూస్18 కథనంలో పేర్కొంది.

అయితే పాకిస్థాన్ సమాచారం విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌కు ముందుగానే ఆపరేషన్ విషయం చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశంలో జైశంకర్ స్పందించినట్లు ఉన్నారు. దాడుల తర్వాతే స్థాయిలో పాక్ సంభాషించినట్టు వెల్లడించారు.

## గోదావరిలో
# 8 మంది యువకుల గల్లంతు

**కోనసీమ, మే 26 నిఘా న్యూస్:**

కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోత్కైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంత్కైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. ఓ పెళ్లికి హాజరు అయ్యి తిరిగి వెళ్తుండగా.. గోదావరిలో సరదాగా గడపడానికి వెళ్లారు స్నేహితులు.. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన స్నేహితులు.. సవిరీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.. మొత్తం 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగగా.. వీరిలో ఎనిమిది మంది గల్లంతు అయ్యారు.. వీరిలో కాకినాడకు చెందిన నలుగురు శేరుల్లంకకు చెందిన మహేష్‌లు ఉన్నారు.. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు..ఎనిమది మంది యువకులు గల్లంత్కైన ఘటనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .. గల్లంత్కైన యువకుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అన్నారు.. యువకుల గల్లంతుపై అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. బాధిత కుటుంబాలకు ధ్కైర్యంగా ఉండాలని అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ ధ్కైర్యం చెప్పారు..

## కొలిక్కి వచ్చిన
# తెలంగాణ కేబినెట్ విస్తరణ

**మొదటి పేజీ తరువాయి...**

ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. వాటి కోసం పోటీ కూడా గట్టిగానే ఉంది.ఈ క్రమంలో తాజాగా కేబినెట్ కూర్పుపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి సారిచింది. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలను ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చింది. ఇక హైకమాండ్ పిలుపుతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తదితర తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ నిన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చలు జరిపారు. అయితే ఈ చర్చల్లో మంత్రివర్గ విస్తరణపై చర్చలు కొలిక్కి రాగా.. పిసిసి కార్యవర్గ కూర్పు పై మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులను సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిశీలించిన అధిష్టానం సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు సమాచారం. అయితే ఈ జాబితాను ఇవాళ మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనాయకులు ఖర్గే, రాహల్, కేసి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సమావేశం తర్వాత మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అయితే, కేబినెట్ విస్తరణ కొలిక్కి వచ్చినా పిసిసి కార్యవర్గంపై మాత్రం ఇంకా చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. పీసీసీ కార్యవర్గ కూర్పులో సామాజిక సమీకరణాలకు కాంగ్రెస్ పెద్దపీట వేనున్నట్టు తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సుమారు 70 శాతం అవకాశం కల్పించనున్న కాంగ్రెస్ వర్గాలు చర్చ జరుగుతోంది.



కాచిగూడ డివిజన్‌లోని రహమత్ బాగ్‌లో రూ.22 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లు పనులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ ప్రవీణ, వాటర్ వర్క్స్ డీజియం కృష్ణ, ఏఈలు భావన, ప్రవీణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శిరీష ఓం ప్రకాష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మే 26(నిఘా న్యూస్):



హిమాయత్ నగర్ డివిజన్‌లోని ఆదర్శ బస్తీలో రూ.33లక్షలతో నిర్మిస్తున్న రీమోడలింగ్ ఆఫ్ డ్రైన్ వాటర్ పైప్ లైన్, ప్రెషర్ పంప్ పనులను డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా వర్షాకాలం బస్తీ ప్రజలు వరదనీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రీమోడలింగ్ ఆఫ్ డ్రైన్ వాటర్ పైప్ లైన్ పనుల ద్వారా సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నయీమ్, స్థానిక నాయకులు ఓం ప్రకాష్,శ్రీహరి, అజార్, అయూబ్, ఫసి, ఫారుక్, బిందియా, అఖిల్, సాయి కిరణ్, మహేష్, ప్రియ రాజ్, పూర్ణచందర్, ప్రభాకర్ గౌడ్, రాజేంద్రప్రసాద్, సంజీవరెడ్డి, రమేష్, జైస్వాల్, సాయి, మోసిన్, అభిషేక్, సందీప్, హితేష్, తదితరులు పాల్గొన్నారు.

– హిమాయత్‌నగర్, మే 26 (నిఘా న్యూస్):

## త్రాగునీటి కోసం తండావాసుల పాట్లు



**మాసాయిపేట్, మే 26 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల పరిధిలోని రామంతపూర్ తండాలో త్రాగునీరు లేక తాండ వాసులు పోలాల వద్దకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నామన్నారు, గత వారం రోజుల నుండి తాండాలో నీటి ఎద్దడి ఏర్పడింది వారం నుండి పలుమార్లు అధికారులతో మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు, నీళ్లు లేక ఆమడ దూరంలో ఉన్న పొలాల వద్దకు వెళ్లి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వృద్ధులకు, చిన్న పిల్లలకు నీళ్లు లేక నానా యాతన పడుతున్నామని తాండ వాసులు ఆవేదన వ్యక్తపరిచారు.

## రహదారి మరమ్మతులు చేపట్టండి



**నారాయణపేట, మే 26 (నిఘా న్యూస్):** నారాయణపేట, జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద పోర్ల గ్రామం నుంచి ఊట్కూర్ కు వెళ్లే రోడ్డును మరమ్మతులు చేసి సహకరించాలని ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన రైతులు ఈ రోడ్డు మరమ్మతు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని పొలాలకు వెళ్లాలంటే రైతులకు నానా అవస్థలు పడుతున్నామని రైతుల ఆవేదన పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం జరగలేదు ఇప్పటికైనా రోడ్డు మరమ్మతు చేయాలని కోరుతున్న రైతులు.

## వేగమంతమైన రేషన్
# దరఖాస్తుల విచారణ ప్రక్రియ

- **ఇప్పటి వరకు 1100మందికి కొత్త రేషన్ కార్డుల జారీ**
- **వచ్చే నెల నుంచి మూడు నెలల రేషన్ కోటా**
- **అంబర్ పేట సర్కిల్ పౌరసరఫరాలశాఖ సహాయ అధికారి దీప్తి**

**అంబర్‌పేట, మే26 (నిఘా న్యూస్):** పౌరసరఫరాల శాఖ అంబర్‌పేట సర్కిల్ పరిధిలో రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని సర్కిల్ ఏఎస్ఐ దీప్తి తెలిపారు. ఐదు మంది ఇన్స్పెక్టర్లు రోజు వంద వరకు దరఖాస్తులను విచారణ చేస్తున్నారని చెప్పారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ వరకు సర్కిల్ పరిధిలో మొత్తం 11,552 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 2654 దరఖాస్తుల విచారణ పూర్తయిందన్నారు. అలాగే 586 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 1,100 మందికి కొత్త రేషన్ కార్డులను జారీ చేశామని తెలిపారు. వారందరికి జూన్ నెల నుంచి రేషన్ కోటా అందుతుందని వెల్లడించారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో విచారణ పూర్తయి అప్లోడ్ చేసిన అర్హులందరికీ జూన్ నెల రేషన్ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.

మూడు నెలల రేషన్ జూన్ నెలలోనే జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ ను జూన్ నెలలోనే ఇస్తున్నట్లు ఏఎస్ఓ దీప్తి తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల్లో ఎవరి దరఖాస్తులైతే అప్రూవర్



అవుతాయో వారందరి పేర్లు మీసేవా పోర్టర్లో చూపించినా వారందరికి సెప్టెంబర్ నెలలో బియ్యం కోటా వస్తుందని చెప్పారు. ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విచారణ కొనసాగుతుందని తెలిపారు. తమ ఇన్స్పెక్టర్లు ఫోన్ చేసి ఇంటికి వచ్చి విచారణ చేస్తారన్నారు. ఫోన్లకు మెసేజ్ లు వస్తాయని ఆమె పేర్కొన్నారు.

# విద్యారంగాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం

### బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**అంబర్‌పేట, మే 26(నిఘా న్యూస్):** విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలి వేసిందని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్రలను అమలు చేస్తున్నారని అన్నారు విద్యారంగంలో నెలకొన్న సమస్యలనుపరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 12సాంఘిక సంక్షేమ గురుకుల ఇంటర్ కళాశాలలను ఎత్తివేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 11 జిల్లాల్లో దాదాపు వందలాది మంది పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారని, కళాశాలలను మూసివేయడం కన్నా కళాశాలలను అభివృద్ధి చేసి నిధులు కేటాయించి మరింత బలోపేతం చేయాలని, గురుకుల కళాశాలలో సరైన వసతులు కల్పించి నాణ్యమైన ఆహార భోజనాన్ని అందిస్తే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో విద్యార్థులలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వెంటనే ఈ పోస్టులను భర్తీ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఫీజుబకాయిలను విడుదల కాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్టిఫికెట్ రాక పై చదువులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పినటువంటి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభించకపోవడం ఉన్నటువంటి గురుకులాలను బలోపేతం చేయకుండా కొత్తగా గురుకుల ఇంటర్ కళాశాలలో మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మే 31 తేదీన ఛలో వరంగల్



### ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ

**షాద్‌నగర్, మే 26 (నిఘా న్యూస్):** ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాల కార్యకర్తల ఆధ్వర్యంలో చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం షాద్ నగర్ దేవిగ్రాండ్ మీటింగ్ హాల్లో ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు నాగభూషణ్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారు 30 సంవత్సరాల నుండి జాతి కోసం ఉద్యమ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగినది ఎంఆర్పిఎస్ దండోరా ఉద్యమంలో సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తించి. ఈనెల 27వ తేదీ న ఢిల్లీలో మందకృష్ణ మాదిగ అన్నగారు అత్యున్నత అవార్డు పద్మశ్రీ పురస్కారాన్ని అందుకొని 31వ తేదీన వరంగల్ కు చేరుకుంటారు కావున యావత్ మాదిగ జాతి మొత్తం జాతి మహాత్ముడైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారికి ఘన స్వాగతం పలుకుదాం ర్యాలీ విజయవంతం చేయడానికి రంగారెడ్డి జిల్లా లోని నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి వాహనలా జన సమీకరణతో 31 తేదీన చలో వరంగల్ కు ప్రతి గ్రామం మండలం, నియోజకవర్గాల, గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్‌కి వచ్చే ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ ధరించుకొని రావాలని విజ్ఞప్తి చేస్తున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు నాగభూషణం మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు చెన్నగల్ల శ్రావణ్ కుమార్ మాదిగ సీనియర్ నాయకులు, గుడెపు ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, చెదురువల్లి లింగం మాదిగ, రాయికల్ వెంకటేశ్ మాదిగ, దేశరథ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులు మధ్యవర్తులను తీసుకురావద్దు

### జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మే 26 (నిఘా న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మందిలో ఆస్తి తగదాలకు సంబంధించిన ఫిర్యాదులు రాగా, భూ తగాధలకు సంబంధించినవి, ఫ్యామిలీ గొడవలు, డబ్బులకు సంబంధించినవి రావడం జరిగింది. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

## కార్మికులతో కలిసి అల్పాహారం తీసుకున్న ఇల్లందు జిఎం



**ఇల్లందు, మే 26 (నిఘా న్యూస్)** ఇల్లందు సింగరేణి కోయగూడెం ఓపెన్ కాస్ట్ నందు ఉదయం సింగరేణి కార్మికులతో కలిసి అల్పాహారం తీసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్న ఇల్లందు జిఎం వీసం కృష్ణయ్య, అనంతరం అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడుతూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించి.ఉత్పత్తిలో ఏరియా మొదటి స్థానంలో ఉండే లా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పెరక శ్రీనివాస్, బ్రహ్మం, కార్మికులు, మారేపల్లి కుమార్ స్వామి తదితరులు ఉన్నారు.

## ముంపు నివారణకు చర్యలు తీసుకోండి

### నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత



**నల్లకుంట, మే 26(నిఘా న్యూస్):** రానున్న వర్షాకాలన్ని పురస్కరించుకొని నల్లకుంట డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలు వరదముంపుకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ వై.అమృత సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం నల్లకుంట లోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ లోని రత్నా నగర్, సత్యానగర్, హుస్సేన్ సాగర్ సర్ ప్లస్ నాలా పరిసర ప్రాంతాలు, గాంధీనగర్(లంక), వెంకటేశ్వరనగర్, సంజీవయ్యనగర్, తిలక్ నగర్ చౌరస్తా, చే నంబర్,బాయమ్మగల్లీ తదితర ప్రాంతాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వర్షాకాలం వరద ముంపుకు సమస్య తలెత్తకుండా ముందస్తుగా బస్తీలు, కాలనీల్లో గల అన్ని నాలాల్లో పూడికతీత పనులను పకడ్బందీగా చేపట్టాలన్నారు. బస్తీలు, కాలనీలు, రోడ్లపై వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలం నల్లాలలో కలుషితమైన నీరు సరఫరా జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జలమండలి అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా వర్షాలు మొదలు కావడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, దోమలు వృద్ధి చెందకుండా ఎంటమాలజి విభాగం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకులు లత, జయ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో బడిబాట



**తూప్రాన్, మే 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలో బడిబాట కార్యక్రమన్ని ఎంపీపీఎస్ తూప్రాన్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఉపాధ్యాయులు కలిసి నిర్వహించినారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం విద్యార్థుల ఇంటింటికి వెళ్లి మా పాఠశాల ప్రత్యేకతలను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేసినారు అంతేకాకుండా పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం, కంప్యూటర్ శిక్షణ గురించి తెలియ చేయడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల పూర్తయిన విద్యార్థులను, ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలరని విద్యార్థుల ఉద్యోగ భవితకు పునాదులు వేయాలని తల్లిదండ్రులతో వివరించారు.

## ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో...
# కార్మిక శ్రమ దోపిడీకి కారకులు ఎవరు..?







**సంగారెడ్డి, మే 26 (నిఘా న్యూస్):** దేశంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ టైర్ల తయారీ పరిశ్రమ ఎంఆర్ఎఫ్. ఈ పరిశ్రమలో నిత్యం జరుగుతున్న శ్రమ దోపిడీపై కార్మికుల గళం వినిపిస్తున్న యాజమాన్యాయం చేతుల్లో ఉండటం విశేషం. 30 ఏళ్లుగా కార్మికులు తమ వెన్ను వచ్చి పని చేసిన ఫలితం అతంతే గానే ఉన్నాయి. ఎంఆర్ఎఫ్ పరిశ్రమను ఎదిగించడంలో పాలుపంచుకున్న కార్మికులు ఇప్పుడు తగిన గుర్తింపు లేని స్థితిలో తాళుతున్నారు. కనీస జీతం, ఉద్యోగ భద్రత వంటి ప్రాథమిక హక్కుల కోసమే ముక్తకంఠంతో పోరాటం చేస్తుంటే పరిశ్రమలో కార్మికుల తరపున పోటీ చేసి గెలిచిన కార్మిక సంఘాలు మాత్రం తమ స్వప్రయోజనాల కోసమే పరిమితమవుతున్నాయనే వాదన బలంగా వినిపిస్తున్నారు. ఇప్పటి వరకు ఐఎన్‌టియూసి కేపిఎస్‌బి ఎంఎస్‌టి ఎన్‌టుసిహెచ్ ఎంఎస్‌తో పాటు పలు కార్మిక సంఘాలు పోటీ చేసి గెలిచిన కార్మికుల సమస్యలు తీర్చడంలో విఫలం చేందు తున్నాయి. ఐఎన్‌టుయూసి రెండు రెండు సార్లు గెలిచిన స్వల్ప అగ్రిమెంట్ చేసి చేతులు దులువు కొన్నారు. సిఐటియూ కార్మిక సంఘం ఎన్నికైన సరైయిన వేతన అగ్రిమెంట్ చేయడం వైపల్యం చెందిన సందర్భాలు ఉన్నాయి. తెలంగాణ కార్మిక సంఘంమాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో కొత్త మేరకు వేతన ఒప్పంద చేసిన రావాల్సిన బెఫిట్‌లో పూర్తి కోతలు పెట్టారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. కేపిఎస్ కార్మిక సంఘం కార్మికుల పక్షణ నిలిచి పోరాటం చేసే కార్మిక సంఘం పేరున్న ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించటంలో లేదనే కార్మికులు పేర్కొనటం విశేషం. బిఎంఎస్‌కు అధికారం ఇస్తే బోనస్ అధిక మొత్తంలో కల్పిస్తామని తెలుపు తున్నారు. ఒక్కో కార్మికుని లక్ష వరకు బోనస్ కల్పిస్తామని గేట్ మీటింగ్ ఆ సంఘం అధ్యక్షులు మల్లేశం తెలుపు తున్నారు. ఈ నెల 28 తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. కార్మికులు ఓటు ఎటు వైపు ఉట్టుందో వేచి చూడాలి. ఎం ఆర్ ఎఫ్ యాజమాన్యం కార్మికుల హక్కులను ప్రశ్నిస్తే నోటీసులు మౌనం పాటించకపోతే సస్పెన్షన్ విధిస్తున్నారనేది సత్య పరిణామంగా ఉంది. ఎంఆర్ఎఫ్ కొత్త యూనిట్‌లో తమ కార్మిక హక్కుల గురించి ప్రశ్నించిన అవుట్ సోర్సింగ్ ట్రేని ఉద్యోగులు 350మంది కార్మికులను అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగించడమే కాక, పలువురికి నోటీసులు, సస్పెన్షన్ లాంటి చర్యలు చేపట్టిన ఏ కార్మిక సంఘం తగిన న్యాయం చేయలేదనే వాదనను కార్మికులు వినిపిస్తున్నారు. ఇది కేవలం ఎం ఆర్ ఎఫ్ పరిశ్రమకే కాదు రాష్ట్రం మొత్తంలో కార్మికులపై కొనసాగుతున్న యాజమాన్యాల దౌర్జన్యం పూరిత చెర్యలుగా భవిస్తున్నారు. కార్మికుల కోసం కార్మిక శాఖ పని చేస్తుందని అందరు అను కుట్టారు. పరిశ్రమలో కార్మిక శాఖ అధికారులు యాజమాన్యలకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారనేది ఆరోపణలు అధికంగా ఉన్నాయి. కార్మిక శాఖ ఉందీ, లేదు అన్న సందేహం కలిగించే విధంగా ప్రభుత్వ వ్యవస్థ నిద్రలో ఉండటం విశేషం. కార్మికుల సమస్యలపై స్పందించాల్సిన శాఖలు, కార్యాలయాలు కంపెనీ మేనేజ్‌మెంట్ వద్ద మోకారిల్లుతుండటం కార్మిక లోకం విస్మయం గురి చేస్తుంది. కార్మిక హక్కులను క్షీణింపజేసే ప్రమాదకర దిశగా చెప్పకొక తప్పదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరంగా తక్షణం పరిశ్రమలపై దర్యాప్తు ప్రారంభించాలి. కార్మికులపై బాధ్యత వహించాల్సిన శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి. అలాగే, కార్మిక సంఘాల అసలైన బాధ్యతను గుర్తు చేస్తూ వారి స్వప్రయోజనాలను రాజకీయాలను దూరంగా ఉండే వ్యక్తులను ఎన్నుకోవల్సిన కార్మికులు అవసరం ఉంది.

# నేడు తూప్రాన్‌కు ఎంపీ. రఘునందన్ రాక

**తూప్రాన్, మే 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో నూతన పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించడానికి ఎంపీ. రఘునందన్ రావు వస్తున్నారు, ముందుగా తూప్రాన్ మున్సిపల్ లోని మహంకాళి దేవాలయంలో వారు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు అనంతరం బిజెపి నాయకుల, మరియు కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి పట్టణ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భాజపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని బిజెపి నేతలు తెలిపారు.

# మమ్మల్ని ఆదుకోండని ఓ తల్లి కన్నీటి వినతి

### 28ఏళ్లగా దివ్యాంగ కుమారున్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తల్లి



**మధిర, మే 26(నిఘా న్యూస్):** నా కుమారుడిని ఆదుకోండి అంటూ ఓ తల్లి కన్నీటి పర్యంత మవుతున్న విషాద ఘటన ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో చోటు చేసుకుంది. పుట్టుకతోనే కాళ్లు,చేతులు చచ్చుబడి వికలాంగుడిగా పుట్టిన కొడుకును ఓ తల్లి దాదాపు 28 ఏళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటోంది.ఒక పక్క కొడుకుని చూసుకుంటూనే కూలి పనులు వెళుతూ జీవనం సాగిస్తుంది.ఇటీవల కాలంలో ప్రభుత్వ పథకాలు కూడా అందకపోవడంతో జీవనం భారంగా మారింది.దీంతో శారద అనే ఆ మహిళ వికలాంగుడైన కొడుకుతో ప్రభుత్వ సాయం కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అధికారులకు వివరించిన తమ సమస్యలు విన్నా అధికారులు ప్రభుత్వ సహాయం అందించేటందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో కన్నీటి పర్యంతమైంది.మధిర పట్టణం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన ముత్తారపు చిరంజీవి శారద దంపతులకు దివ్యాంగ కుమారుడు శ్రీనివాస్(28) కుమార్తె శివాని ఉన్నారు.శారదా భర్త ముత్తారపు చిరంజీవి అద్దెకు ఆటోను తీసుకొని నడుపుతున్నాడు అయితే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడంతో ఆటోకి కిరాయిలు లేక కుటుంబ భారం మరింత కష్టంగా మారింది.ఓవైపు తన కుమార్తె పీజీ చదువుతుందని తనకు ఫీజులు కట్టే స్థితిలో కూడా లేమని శారద విలపించింది. వికలాంగుడైన కొడుకుకు వచ్చే పెన్షన్ 4 వేలు డైపర్లకు కూడా సరిపోవట్లేదని వాపోయింది.అంతేగాక 30 ఏళ్లగా వారు ఉండటానికి కనీసం సొంత ఇల్లు కూడా లేదని అద్దె ఇంట్లోనే ఉంటున్నామని అద్దె కట్టడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది.నా కుమారుడిని బాగు చేసుకోవడం కోసం హైదరాబాద్,విజయవాడలో అనేక హాస్పిటల్లో తిరిగిన ఫలితం దక్కలేదంది.ఎన్నికల ముందు నాయకులు హామీలు ఇచ్చి నా దివ్యంగా కుమారుడు శ్రీనివాసు ఓటును వినియోగించుకుంటున్నారు కానీ మాకు ఎవరూ న్యాయం చేయట్లేదు చెప్పుకొచ్చింది.స్థానిక ప్రజా ప్రతినిధి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం తరపున కనీసం మాకు ఉండటానికి గుడైనా కల్పించాలని, అలాగే కేర్ టేకర్ వేతనం ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటుంది.

# శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి




**మహేశ్వరం, మే 26(నిఘా న్యూస్):** మహేశ్వరం ఏసిపి అధికారిగా ఎస్. జానకి రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 1998 బ్యాచ్‌కి చెందిన ఆయన హైదరాబాద్ మెట్రో డెవల ప్మెంట్ అథారిటీ నుంచి బదిలీలో భాగంగా లక్ష్మీ కాంత్ రెడ్డి స్థానంలో మహేశ్వరం ఏసీపిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన పరిధిలోని ప్రాంతంలో నేరాలను అదుపు చేయడానికి కృషి చేస్తానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలు ప్రజా ప్రతినిధులు శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**ఉప్పల్, మే 26 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకునూరి రాణి రూ.55 వేలు, రాములు రూ.47వేలు, కోకొండ స్వప్న రూ.55 వేలుసాయి రెడ్డి మౌనిక రెడ్డి రూ.60వేలు తయార బేగం రూ.37వేలుజెర్రీపోతుల బాలరాజు రూ.60వేలు రావుల అశోక్ కుమార్ రూ.47వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్ రెడ్డి లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, మల్లాపూర్, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మి, కప్పర సాయి కిరణ్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, తుమ్మల దేవి రెడ్డి,ఆకిటి ఆగం రెడ్డి, నెమలి అనిల్ కుమార్, విట్టల్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, కుసంగుల సతీష్ ముదిరాజ్, అల్వాల్ భాస్కర్, అలుగురా అనిల్, జనగాం రామకృష్ణ, విజయ్, సతీష్ సత్యనారాయణ, పూజారి హనుమంతు, అమర్, సత్యం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చటాన్ పల్లి రైల్వే గేట్ పైనుంచి వంతెన

- నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు
- షాద్‌నగర్ తాలూకా జాయింట్ యాక్షన్ కమిటీ



**షాద్నగర్, మే 26 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం చటాన్‌పల్లి రైల్వే గేటు సమస్య చాలా ఏళ్లుగా, ఇక్కడి నియోజకవర్గ ప్రజలకు గుదిబండగా మారిందని, ఆరోగ్యపరంగా మరియు వ్యాపార పరంగా అత్యవసర పరిస్థితులలో ఎంతోమంది పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్న వేళ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని చటాన్ పల్లి రైల్వే గేట్ పై నుండి వంతెన నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర నిధులు విడుదలయ్యే విధంగా సాధ్యమైనంత తొందరగా ఒత్తిడి తీసుకొచ్చి 814కోట్ల రూపాయలను విడుదల చేయించడం జరిగింది. షాద్‌నగర్ తాలూకా జాయింట్ యాక్షన్ కమిటీ తరపున పలుమార్లు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ఈ వంతెన నిర్మాణానికి 184కోట్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు అదేవిధంగా ఈ వంతెన నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుఅభినందనలు. ఎమ్మెల్యేకు మా షాద్ నగర్ తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ, నియోజకవర్గ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్ నగర్ తాలూకా చైర్మన్ ఎం.జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్ రాజ్,గొర్ల రాము, అర్జునప్ప, మందారం నరసింహులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# విశాఖపట్నంలో తెలంగాణ పిజి డా.చంద్రలేఖకు అవార్డు



**హైదరాబాద్, మే 26 (నిఘా న్యూస్):** ఉస్మానియా వైద్య విద్య కళాశాలలో పీ.జీ ఫైనల్ ఇయర్ చదువుతున్న పీ.జీ డాక్టర్లు పదిమంది నగరంలోని సుల్తాన్ బజార్ ప్రసూతి ఆసుపత్రిలో ప్రసూతి వైద్య వృత్తి నైపుణ్యత శిక్షణ పొందుతున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జే.అనురాధ వెల్లడించారు.అయితే ఆంధ్ర రాష్ట్రం విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూరిస్టాల్‌లో ఫోగ్సీ స్వచ్ఛంద సంస్థ వారు 2025మహిళా ఆరోగ్యం,మహిళల శ్రేయస్సు అంశం పైన పీ.జీ చదువుతున్న డాక్టర్లను పైన సూచించిన అంశంపై సమావేశంలో ప్రదర్శించాలని సమావేశం నిర్వహించారు. ఈ ప్రజెంటేషన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం సుల్తాన్ బజార్ ప్రసూతి ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న 10మంది పీజీ డాక్టర్లతో పాటు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రం, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి పీ.జీ చదువుతున్న మొత్తం 70మంది డాక్టర్లు ఈ పోటీలలో పాల్గొన్నారు.సుల్తాన్ బజార్ ప్రసూతి ఆసుపత్రిలో వైద్య వృత్తి నైపుణ్యత శిక్షణ పొందుతున్న ఫైనల్ ఇయర్ పీ.జీ ప్రసూతి డాక్టర్ పుల్లేటికుర్తి చంద్రలేఖ ఎం.ఆర్.కె.హెచ్ సిండ్రోమ్ వ్యాధిని అనుసరించి ప్రజెంటేషన్‌లో భాగంగా ఆన్లైన్ పద్ధతిన పోస్టర్ ప్రదర్శన చేయడంతో న్యాయ నిర్ణేతలు డాక్టర్ పుల్లేటికుర్తి. చంద్రలేఖకు ఐదవ బహుమతి ప్రకటించడం విశేషం. ప్రశంస పత్రం అందుకున్న డాక్టర్ పుల్లేటికుర్తి. చంద్రలేఖ మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె.అనురాధ ప్రోత్సాహంతో పాటు,వారు సూచించిన మార్గదర్శకాలను పాటించడంతో ఈ ప్రశంస పత్రం అందుకోవడం జరిగిందని వారు ఆనందంతో మాట్లాడారు.మహిళల ఆరోగ్యమే తన లక్ష్యంగా వైద్య వృత్తిని ఎంపిక చేసుకోవడం జరిగిందని వివరించారు. సేవా భావంతో మహిళలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో వైద్య విద్య చదువును చదువుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# గ్రంథాలయ భవనం పనులను పూర్తి చేసి ఉపయోగం లోకి తేవాలి



**ముషీరాబాద్, మే26 (నిఘా న్యూస్):** రాంనగర్ డివిజన్లోని బాకారంలో పెండింగ్లో ఉన్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి పాఠకులకు ఉపయోగములోకి తీసుకురావాలని కోరుతూ సోమవారం నగర గ్రంథాలయ కార్యదర్శి పద్మజను రాంనగర్ కార్పొరేటర్ కె. రవిచారి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు ఇప్పటికి మూడు నాలుగు సంవత్సరాలుగా పనులు పూర్తి కావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని చెప్పుకొచ్చారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు నిధులను విడుదల చేసి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలని లేని పక్షంలో స్థానికులతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బీర్ల



**ఆలేరు, మే 26 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బీర్ల,ఐలయ్య తిరుపతిలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సాగుతూ కుటుంబం సుఖసంతో ఉండాలని ఆలేరు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత వారి కుమార్తె కుమారుడు,కంచర్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.

# మూడు మండలాల్లో కేటీఆర్ సేనవిస్తృత సమావేశం



**ముస్తాబాద్, మే 26(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు నివాసం వద్ద కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ఆధ్వర్యంలో ముస్తాబాద్, తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల కేటీఆర్ సేన కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గోపాల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ వైఫల్యాలను గ్రామస్థాయిలోని ప్రతి ఇంటింటికి తీసుకుపోవాలని కేటీఆర్ సేనకు సూచించారు. తదుపరి మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ 10 ఏళ్ల పరిపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అన్ని రంగాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. ప్రజలు కేసీఆర్ పరిపాలన కోరుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాలను గెలిపించేందుకు కేటీఆర్ సేన సైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రిగా చేసేవరకు మనమంతా ప్రజాక్షేత్రంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, నందగిరి భాస్కర్ గౌడ్, సాకీర్, మండల కమిటీ నాయకులు కరెడ్ల మల్లారెడ్డి, భూక్య మధు, కోడూరి మనీష్, నర్సింలు, నాగరాజు, రవీందర్, మహేష్, నరేంద్ర చారి, సతీష్, సురేష్, మహేష్, గణేష్, రాజేష్, సంతోష్, నరేందర్, భాను తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ కిడ్స్ ప్లే స్కూల్స్

- హనుమకొండ జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ కి ఫిర్యాదు
- స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి




**వరంగల్, మే 26 (నిఘా న్యూస్):** స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వీధికి ఒక కిడ్స్ ప్లే స్కూల్స్ ను నడిపిస్తున్న పట్టించుకోని హనుమకొండ జిల్లా ఎంఈఓ మరియు అదేవిధంగా డీఈఓ. ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగాప్లే కిడ్స్ స్కూల్స్ నడిపిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అదేవిధంగా విద్యార్థులను మరియు తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ లకే లక్షల ఫీజు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నడిపిస్తూ వారికి ఉండవలసిన ప్రాంతంలో ఉండకుండా ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ లో క్లాసులు చెప్తూ వారికి ఎటువంటి ఫైర్ సేఫ్టీ లేకుండానే ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు నడిపిస్తున్నారు. ప్రమాదవశాత్తు విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యులు అని ఈ సందర్భంగా మేము అడుగుతున్నాం. కాబట్టి దయతలిచి స్థానిక హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ కిడ్స్ ప్లే స్కూల్స్ ను తక్షణమే మూసివేయాలని ఈ సందర్భంగా మనవి చేయడం జరుగుతుంది. అదేవిధంగా హనుమకొండ జిల్లా డిఇఓ, ఎం ఈ ఓ లకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకుండా కాలయాపన చేయడం జరుగుతుంది. కాబట్టి ఈ చిన్నారి పిల్లలకు తగిన న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ నాయకులు చెట్టుపల్లి శివకుమార్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

### ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్‌నగర్, మే 26(నిఘా న్యూస్):** నియోజకవర్గంలో విడుతలవారీగా నిరుపేదలు అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల, కాశీ రెడ్డి గూడ, కడియాల గుట తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సీ లాల్, ఎంపిఒ జయంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరోజ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య గౌడ్, శేఖర్ గౌడ్, అర్జున్ రాజు నాయక్, లక్మన్, నర్సింలు పరిశురాం, జగన్, అంజయ్య, చింటూ, రాజు, మల్లేష్, రాజు గౌడ్, మల్లేశ్, రాఘవేందర్ రెడ్డిమాధవ రెడ్డి, శివ కుమార్, లింగం, దర్శన్ గౌడ్, ఆంజనేయులు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




అంబర్ పేట్ డివిజన్ బాపునగర్‌లోని నాలా పరివాహక ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం మొదలైన నేపథ్యంలో డివిజన్లోని నాలాలలో పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. బాపు నగర్ నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక బస్తి ప్రజలు సంతోష్ చారి, రిజ్వాన్, మౌలాలి, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**– అంబర్‌పేట, మే 26(నిఘా న్యూస్):**

# నేడు లోకేశ్వరానికి మంత్రి సీతక్క రాక

### సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఏఎస్పీ అవినాష్ కుమార్



**లోకేశ్వరం, మే 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన లోకేశ్వరంలో జరగనున్న కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ,సభా ప్రాంగణాన్ని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి,మంత్రి సీతక్క రానున్న నేపథ్యంలో సభాస్థలి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని స్థానిక ఎస్సై అశోక్‌కు సూచించారు. ఇందులో ఏఎస్ఐ దిగంబర్,నాయకులు గంజాల గంగాధర్, వెంకటేశ్వర్లు, రాజేశ్వర్, గంగాధర్‌లు ఉన్నారు

# నాడు వైయస్సార్... నేడు రేవంత్ రెడ్డి పేదల కలలను నిజం చేస్తున్నారు



**మహేశ్వరం, మే 26(నిఘా న్యూస్):** నాడు వైయస్సార్, నేడు రేవంత్ రెడ్డి పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్నారన్నారని జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి షేక్ జహంగీర్ అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ 19వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారి స్థలంలో ఇంటి నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్తోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదల అందరికీ ఈ పథకం ప్రజా ప్రభుత్వంలో నమోదు చేసుకున్న అర్హులందరికీ దశలవారీగా వారి సొంతింటి కలను నెరవేర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాబు, నాయకులు నవీన్ గౌడ్, మల్లికార్జున్, లోకేష్, వార్డు అధికారులు నరేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించండి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతపూర్, మే 26 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణానగర్‌లో డ్రైనేజీస్ సమస్య వెంటనే పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ జీఎం సంతోష్, అధికారులతో ఎమ్మెల్యే సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శాంక్షన్ అయిన వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తే చూస్తూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు ఎండి జాంగిర్ బాలకృష్ణ నగర్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు




**ఇల్లందు, మే 26 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో మహబూబాద్ రోడ్ లో ఉన్న చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా, మహబూబాబాద్ నుండి ఇల్లందువైపు వస్తున్న ఎర్టిగా వెహికల్ నెంబర్ టిఎస్ 28 ఎం 7477 వావానమును ఆపి తనిఖీ చేయగా వాహనంలో అక్రమ మద్యం బాటిల్స్ ఉన్నాయి. వాటిని తనిఖీ చేయగా (ఐ. బి) ఇంపీరియల్ బ్లూ ఆరు బాక్సులు, ఎంసీ విస్కీ 4 బాక్సులు, రాయల్ స్టాగ్ క్వాటర్ బాక్స్ ఒకటి, మెన్షన్ హౌస్ బ్రాందీ బాక్సులు ఏడు, ఆఫీసర్ ఛాయిస్ బాక్సులు 5, నాకౌట్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ బాక్సులు 16, 5000 బీర్ బాక్సలు5, డీకే క్వార్టర్ 192 బాటిల్స్, విడిగా ఉన్న మ్యాన్షన్ హౌస్20 క్వాటర్ బాటిల్స్, రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిల్స్ 10, ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిల్స్ 20 .బాక్సులను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి బోడ బాలాజీ సన్నాఫ్ సామ్య 34 సం.st లంబాడీ. వ్యాపారం పీకే వన్ సెంటర్ మణుగూరు కి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేయనైనది. వీటి విలువ సుమారు 3,0,7200 గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

## కనువిందు చేసిన మయూరం



**అశ్వారావుపేట, మే 26 (నిఘా న్యూస్):** ప్రకృతి అందాలను తిలకించడం.. ప్రకృతి ప్రేమికులకు ఎంతో సంతోషాన్నిస్తుంది. అందులోనూ పక్షుల కిలకిల రావాలు మరింత ఆనందాన్ని కలిగిస్తాయి. అటువంటి వాటిలో మన జాతీయ పక్షి నెమలి (పీకాక్) ఒకటి. దాని అందాలను చూస్తే మైమరిచిపోవాల్సిందే. అటువంటి నెమలి.. కళ్లెదుట కనిపిస్తే..! అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట, రెడ్డిగూడెం గ్రామాల సమీపంలోగల మేడారం కాలనీలో సమ్మక్క-సారక్క ఆలయం ఉంది. అక్కడ ఇటీవల నెమలి కలియ తిరుగుతూ.. ఆలయ ప్రాంగణంలో నెమలి పించంతో అటుగా వెళుతున్న వారికి కనువిందు చేసింది. దీంతో ప్రకృతి ప్రేమికులు మయూరంను తమ ఫోన్లలో బంధించుకుంటున్నారు. సాయంత్రం వేళ ప్రకృతి ఎంతో రమణీయంగా ఉంటుంది. ఆ అద్భుత సమయంలో ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తూ నెమలి అ సమయంలో ప్రేమికుల మనసును దోచుకుంటున్నాయి. ఈ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరు వావ్ అంటున్నారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**డోర్నకల్, మే 26 ( నిఘా న్యూస్):** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం టీజేఎఫ్ 25 సంవత్సరాల సంబరం రజవోత్సవాలు మే 31న ,హైదరాబాదులో జరుగు టీజేఎఫ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.సోమవారం డోర్నకల్ మండల కేంద్రంలో తహసిల్దార్ ఇమ్మాయిల్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య కో- కన్వీనర్,గాడిపల్లి శేఖర్, కొప్పుల సత్యనారాయణ, ధారావత్ కిషన్ దేశ బోయిన శ్రీను కాడెం ప్రశాంత్ సంఘం నాయకులు కరుణాకర్,బాలగాని నవీన్, శ్రీను విజయ్ పాల్గొన్నారు.

## నిధుల మంజూరుతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు



**ముషీరాబాద్, మే 26 (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్లో పార్కుల అభివృద్ధి కొరకు గాంధీనగర్ కార్పొరేటర్ పావని కృషితో మంజూరు కాబడిన 26లక్షల నిధులతో కొనసాగుతున్న జీహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ సహా బీజేపీ నేతలు కార్యకర్తలు ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ లతో కలిసి పనులను పర్యవేక్షించారు. అందులో భాగంగా జవహర్ నగర్,టిఆర్టీ గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం స్థానికులు చేసిన అభ్యర్థన మేరకు పనులు కొనసాగుతున్నాయని, వీటితో పాటు సురభి పార్క్,కెనరా బ్యాంక్ పార్క్ లలో కూడా సమన్వయంగా పనులు జరుతున్నాయని కార్పొరేటర్ పావని తెలిపారు. వీటితో పాటు పెండింగ్ లో వున్న ఇతర అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ బీజేపీ సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్ డి.ఎస్ రెడ్డి ధోనేటి సత్యం,లక్ష్మీనారాయణ,స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఉద్యోగాల సాధనలో

# ఐపిసిఈ సంస్థ విజయకేతనం



**బాలాపూర్, మే 26 (నిఘా న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాన్వేషణలో ఉన్న విద్యార్థులకు ఐపిసిఈ దిక్సూచిగా నిలుస్తుందని ఆ సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరావు లు అన్నారు. ఆదివారం ఐపిసిఈ సంస్థల విజయోత్సవ సభ ఐఆర్ఎఫ్ హైదరాబాద్ లో వేలాది మంది విద్యార్థుల సమక్షంలో కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. బ్యాంకింగ్, ఎస్ఎస్సి, ఆర్ఆర్ బి, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో పలు ఉన్నత ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి ఘనంగా సత్కరించి మొమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష ఏదైనా ఫలితం ఐపిసిఈ తోనే సాధ్యమని మా విద్యార్థులు నిరూపించారని తెలిపారు. ఉద్యోగ సాధనలో విద్యార్థులు వేసే ప్రతి అడుగులో చివరి వరకు సంస్థ తోడుగా ఉంటూ ప్రోత్సహిస్తుందన్నారు. సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ఐపీసీఈ విద్యార్థులు సాధించిన పలు ప్రభుత్వ ఉద్యోగాలు ఎంతో సంతోషాన్నించిందని, ఐపిసిఈ కి రెండు తెలుగు రాష్ట్రాలలో 9 బ్రాంచ్‌లు, 2ఐఆర్ఎఫ్ రెసిడెన్షియల్ బ్రాంచీలు ఉన్నాయని ప్రత్యేక వసతులతో 5 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఐ ఆర్ ఎఫ్ క్యాంపస్ ను స్థాపించడం జరిగింది. తమ తొమ్మిది బ్రాంచ్‌లలో క్లాస్ రూమ్ కోచింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నిర్వహించి ప్రతిభ కలిగిన విద్యార్థులను ఐఆర్ఎఫ్ క్యాంపస్ నందు ఉచిత భోజన వసతులతో పాటు సీనియర్ అధ్యాపకులతో ప్రత్యేక శిక్షణ, మార్క్ టెస్ట్‌లు వాటి ఎక్స్‌ప్లనేషన్లు ఇవ్వడంతో పాటు ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్నత ఉద్యోగాలు సాధించే విధంగా కరికులం రూపొందించి 2024 ఎస్ఎస్సి క్యాలెండర్ నందు 100కు పైగా ఉద్యోగాలను సాధించిన ఘనత ఐపిసిఈ ఐఆర్ఎఫ్ క్యాంపస్ కు ఉన్నది అని అన్నారు. వేలాదిమంది విద్యార్థులు ప్రతి సంవత్సరం శిక్షణ పొందుతూ పలు ఉద్యోగాలు సాధిస్తున్నారని, రానున్న రోజుల్లోనూ రైల్వే, ఎస్ఎస్సి, బ్యాంకింగ్, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి రంగాలలో వేలాది ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రానున్నాయని విద్యార్థులు శిక్షణ పొంది ఈ ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆలేరులో తిరంగా ర్యాలీ



**ఆలేరు, మే 26 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని తిరంగి ర్యాలీ ఘనంగా జరిగింది. స్థానిక రైల్వే గేట్ ప్రాధాన్యంలో స్వామి వివేకానంద విగ్రహం నుండి ప్రారంభమై కనకదుర్గ దేవాలయం అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకున్నది. త్రివిధ దళాలకు కృతజ్ఞతలు అర్పిస్తూ బిజెపి శ్రేణులు జై భారత్ మాతాకీ జై జై మాత భారత్ మాత వందేమాతరం అంటూ నినాదాల చేస్తూ ర్యాలీ చేపట్టారు. ప్రజలు యువకులు నాయకులు పెద్ద సంఖ్యలో ర్యాలీకి తరలివచ్చిపాల్గొనిరు, అంబేద్కర్ విగ్రహం దగ్గర సభను నిర్వహించారు. బిజెపి నాయకులు చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా బండిరాజల శంకర్ హాజరయ్యారు అతిథిగా యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్,ఆలేరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పడాల శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు పసుపును వీరేశం, బిజెపి పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ ప్రబారి బిజెపి నాయకులు వడ్డెమాన్ నరేందర్ ఓబీసీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ కార్యకృష్ణ తునికి దశరథ బడుగు జాంగిర్ పులివలుపుల, మహేష్ చిలుకూరి నరసింహారెడ్డి అలీ సందీప్ బైరి మహేందర్ కళ్లెం, రాజు ఏలగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన స్థల పరిశీలన



**వరంగల్, మే 26 (నిఘా న్యూస్):** సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సాకారసి కుంట వద్ద ఇసుక లారీల అడ్డ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థల పరిశీలన జరిగింది. విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అనుకూలమైన ప్రదేశాన్ని ప్రజా సంఘాల నాయకులు గుర్తించారు. స్థానిక ప్రజా సంఘాల అభిప్రాయాలు, వరంగల్ తూర్పు నియోజకవర్గం మంత్రి వర్యురాలు కొండా సురేఖ మురళీధర్ రావు ఆధ్వర్యంలో ముందుకు వెళుతమని తెలిపారు పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు సంఘీ ఎలేందర్ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు పులిశేరి నరేందర్ విగ్రహ దాత వై ఎచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాదాసు రాజు దళిత మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల రాజేందర్ దళిత కుల పోరాట సమితి కిల వరంగల్ మండల్ కార్యదర్శి డిహెచ్పిఎస్ నాయకులు మంద నవీన్ వేల్పుగొండ నర్సింగరావు పోలేపాక అజయ్ పాల్గొన్నారు.

## గానకోకిల బెల్లి లలిత కు ఘన నివాళులు




**మోత్కూరు, మే 26(నిఘా న్యూస్):** మోత్కూర్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ మలిదశ ఉద్యమం గాన కోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడైన శ్రీరామ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.తన ఆటపాటలతో తెలంగాణ భావజాలాన్నీ ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరిచి, తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించిందని మోత్కూరు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపెల్లి కళ్యాణ్ చక్రవర్తి, మార్కెట్ డైరెక్టర్లు ఎండి. సమీరుద్దీన్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అయ్యాజ్, ఎండి షాకీర్, మెంట నాగేష్, అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీను, ఎడ్ల శ్రీనివాస్, లింగయ్య, రాములు, ఎండి.బాబర్, అవిశెట్టి మధు, శివ, తొట్ల సాయి, మణికంత తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం




**బెల్లంకొండ మే 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు స్థానిక ఎమ్మార్వో అష్రిపున్నిసా బేగం, ఎస్సై డి ప్రవీణ్, ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత వ్యాధుల నుండి రక్షణ వ్యాధి నిరోధక శక్తిని పెరుగుతుందని జ్ఞాపకశక్తి చేకూరుతుందని తొందరగా ముసలివారు కాకుండా కాపాడు వచ్చునని సిజినల్ పండ్లు చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ అష్రిపున్నిసా బేగం, ఎస్సై డి.ప్రవీణ్, ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్ రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండల అభివృద్ధి సిబ్బంది ఆయుష్ సిబ్బంది యోగ టీచర్లు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేద్దాం

### రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్



**బెల్లంకొండ, మే 26 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జన్మించిన వందేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 27,28,29 తేదీల్లో కడపలో జరగనున్న మహానాడు టిడిపి స్థాపించినప్పటి నుంచి మొదటి సారిగా కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మూడు మండలాల్లో కేటీఆర్ సేనవిస్తృత సమావేశం



**ముస్తాబాద్, మే 26(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు నివాసం వద్ద కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ఆధ్వర్యంలో ముస్తాబాద్, తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల కేటీఆర్ సేన కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోపాల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను గ్రామస్థాయిలోని ప్రతి ఇంటింటికి తీసుకుపోవాలని కేటీఆర్ సేనకు సూచించారు. తదుపరి మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ 10 ఏళ్ల పరిపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అన్ని రంగాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. ప్రజలు కేసీఆర్ పరిపాలన కోరుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాలను గెలిపించేందుకు కేటీఆర్ సేన సైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా చేసేవరకు మనమంతా ప్రజాక్షేత్రంలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, నందగిరి భాస్కర్ గౌడ్, సాకీర్, మండల కమిటీ నాయకులు కరెడ్ల మల్లారెడ్డి, భూక్య మధు, కోడూరి మనీష్, నర్సింలు, నాగరాజు, రవీందర్, మహేష్, నరేంద్ర చారి, సతీష్, సురేష్, మహేష్, గణేష్, రాజేష్, సంతోష్, నరేందర్, భాను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, మే 26 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్, బీసీ ఏరియాలో 51లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు, 12లక్షల రూపాయలతో నాచారం, బాబానగర్ కాలనీలోని రజక శ్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధి కోసం అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ డిఈ. రూపా, ఏఈ. శ్రవంతి, బిఆర్‌యస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ఓల్డ్ మల్లాపూర్ వాసులు, నాచారం రజక సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పెంతే కోస్తు మిషన్ బోధనలు



**ఉప్పల్, మే 26 ( నిఘా న్యూస్):** పెంతెకోస్తు మిషన్ చర్చి బైబిలు బోధనలు ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో సోమవారం 26 నుండి గురువారం 28సాయంత్రం 6 గంటల- 9వరకు జరగనున్నాయి. "మంచి సమరయుడైన యేసుక్రీస్తును గురించి, కొత్త నిబంధన సంఘం అంశంపై ఆత్మీయ వర్తమానం పాస్టర్ లూకాస్ ప్రసంగించారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ, అన్ని క్రైస్తవ డినామినేషన్ లు, ఇండిపెండెంట్ చర్చిల విశ్వాసులు పాస్టర్లు పాల్గొని బైబిలు బోధనలు వినాలని ఇంచార్జ్ బ్రదర్ బ్రదర్ శ్యాం పాల్ ఆహ్వానిస్తూ, అందరికీ బోజన సౌకర్యం ఉంటుందని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ముషీరాబాద్, 26 మే (నిఘా న్యూస్):** నియోజకవర్గం లోని రాంనగర్ డివిజన్, కవాడిగూడ డివిజన్, ముషీరాబాద్ డివిజన్ లలో దరఖాస్తు చేసుకున్న అర్హులగు వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నాలుగు లక్షల ముప్పై నాలుగువేల రూపాయలతో కూడుకున్న 12మందికి చెక్కులు అందజేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, కార్యదర్శులు, సాయి కృష్ణ, దామోదర్ రెడ్డి, దీన్ దయాల్ రెడ్డి, శివ ముదిరాజ్, శ్రీధర్ చారి, రాజశేఖర్ గౌడ్, రాజేష్, వల్లాల రవి, బల్ల ప్రశాంత్, సంతోష్, వెంకటేష్, బల్వంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## గానకోకిల బెల్లి లలిత కు ఘన నివాళులు

**మోత్కూరు, మే 26 (నిఘా న్యూస్):** మోత్కూర్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ మలిదశ ఉద్యమం గాన కోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడైన శ్రీరామ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.తన ఆటపాటలతో తెలంగాణ భావజాలాన్నీ ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరిచి, తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించిందని మోత్కూరు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న,బొడ్డుపెల్లి కళ్యాణ్ చక్రవర్తి, మార్కెట్ డైరెక్టర్లు ఎండి.సమీరుద్దీన్,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అయ్యాజ్, ఎండి షాకీర్,మెంట నాగేష్, అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీను, ఎడ్ల శ్రీనివాస్, లింగయ్య,రాములు, ఎండి.బాబర్, అవిశెట్టి మధు, శివ, తొట్ల సాయి, మణికంత తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతమే లక్ష్యం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ

**వికారాబాద్, మే 26 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి, గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ఆహోర్నిశలు కృషి చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన జన ఆరోగ్య సమితి నిధులతో జిల్లా పాలన అధికారి ప్రతిక్ జైన్ ప్రోత్సాహంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకొన్న మరమ్మత్తు పనులను మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. రోగులకు అవసరమగు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా పరిధిలోని పూడూరు గ్రామాన్ని పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్ దేవిక రెడ్డితో రోగులకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ దేవిక రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారా ఆరోగ్య కేంద్రంలో పూర్తి చేయించిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అవసరమగు ఏర్పాట్లు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రత వాతావరణం ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు . ఆరోగ్య కేంద్రం పరిసరాలు, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచడంతో, ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య వాతావరణం కల్పించడంతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించే రోగులకు ఉపశమనం లభిస్తుందని స్పష్టంగా వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున జిల్లా పాలన అధికారి ప్రతిక్ జైన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణకు డాక్టర్ దేవిక రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో




ఏ.ఓ. డాక్టర్ ప్రవీణ్ కుమార్, మహేష్, పి. హెచ్. ఎన్ అనిత, క్షేత్రస్థాయి పర్యవేక్షణ అధికారిణి ఎన్. సుజాత, ఎం.పి.హెచ్. ఎ.గోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## క్రీడా అభివృద్ధికి ప్రతి కాలనీలో కోచింగ్ శిబిరాలు అవసరం

### మాజీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్

**బాలాపూర్, మే 26 (నిఘా న్యూస్):** బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్‌లోని శ్రీ మారుతి నగర్ కాలనీలో వెంకట్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ ఇంటర్నల్ టోర్నమెంట్ శనివారం ఉదయంతో ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 8నుంచి 12సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ లు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందనీ, భవిష్యత్‌లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు ఇక్కడినుంచే ఎదగాలనీ, ప్రతి కాలనీలో ఇలాంటి శిక్షణా శిబిరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ మాట్లాడుతూ శ్రీ మారుతి నగర్ నుంచి చిన్నారులు క్రీడా రంగంలో ముందుకు రావడం గర్వంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలకు కాలనీ సంఘం తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని అన్నారు. ఆటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, పిల్లల్లో క్రమశిక్షణ, పోటీ భావం, సహనంతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. ఈ టోర్నీలో పి ప్రసన్న, ఎన్ మేఘన విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌కు నీలం వెంకట్ మల్లా నేతృత్వంలోని కోచ్‌ల బృందం శిక్షణ అందించింది. కార్యక్రమంలో నీలం స్వరూప్, నీలం నిశాంత్ శివ, కిట్టు, మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ యజమాని నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

### బార్‌లో గొడవ ఆపేందుకు యత్నించిన పవన్ మృతి





**ఉప్పల్, మే 26 (నిఘా న్యూస్):** బార్ యజమాని నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణం బలిగొంది. స్నేహితుల మధ్య గొడవ ఆపేందుకు యత్నించిన ఓ యువకుడు ప్రాణం కోల్పోయారు. ఈ సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ లోని గుడ్ డే బార్ లో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం అంబర్ పేట్ బాపునగర్ చెందిన కుమ్మరి భాస్కర్ కుమారుడు పవన్ కుమార్(26) అతని మిత్రుడైన రిషికేష్ అలియాస్ నాని తో కలిసి ఆదివారం రాత్రి 10:30 గంటల ప్రాంతంలో గుడ్ డే బార్ కు మద్యం సేవించడానికి వచ్చారు. అదే సమయంలో అంబర్ పేట్ పటేల్ నగర్ కు చెందిన లింగనోళ్ల శ్రవణ్ కుమార్ గౌడ్(26) పక్క టేబుల్ లో ఉన్న హరికృష్ణ అనే వ్యక్తితో గొడవకు దిగి బీర్ బాటిల్ తో కొట్టేందుకు యత్నించగా పవన్ కుమార్ అడ్డుకోబోయాడు. దీంతో ఆగ్రహానికి గురైన శ్రవణ్ కుమార్ గౌడ్ కోపంతో పవన్ కుమార్ కణత పై బీర్ బాటిల్ తో గట్టిగా కొట్టడంతో అక్కడికక్కడే పడి మృతి చెందాడు. హరికృష్ణకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంత పెద్ద ఎత్తున బార్ లో గొడవ జరుగుతున్న యాజమాన్యం పట్టించుకోవడం పోవడం వల్లే పవన్ కుమార్ మరణించాడని తండ్రి భాస్కర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బార్ యజమాని, శ్రవణ్ కుమార్ గౌడ్ లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పవన్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఉప్పల్ సీఐ ఎన్ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

**హైదరాబద్,మే26(నిఘా న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

## దుర్గా మల్లీశ్వర స్వామి ఆలయంలో చోరీ

### హుండీలోని డబ్బులు దోచుకెళ్లిన దుండగులు



**తూప్రాన్, మే 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. గర్భగుడి డోర్ తాళాలను స్టీల్ రాడ్ తో పగలగొట్టి హుండీ డబ్బులను దొంగలించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. సీసీ పుటేజ్ ఆధారంగా నిందితుడు మల్కాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్‌గా పోలీసులు గుర్తించారు. గతంలో దుర్గమ్మ ఆలయ హుండీని సైతం పగలగొట్టి నగదును దోచుకెళ్ళాడు, అలాగే గ్రామానికి చెందిన భేతి శకుంతల ఇంటి తాళాలు పగలగొట్టి నగదు, బంగారం దోచుకెల్లగా శకుంతల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసు విచారణలో నిందితుడు జహంగీర్ నేరం రుజువు కావడంతో కేసు నమోదయింది. గర్భగుడిలోకి చొరబడి ఆలయ పవిత్రతకు భంగం కలిగించడంతోపాటు హుండీ పగలగొట్టి నగదుతో ఊడయించిన నిందితుడుపై పోలీసులు కఠిన చర్య తీసుకోవాలని ఆలయ ఫౌండర్ అమిరిశెట్టి సతీష్ గుప్తా, ఎస్సై శివానందం కు ఫిర్యాదు చేశాడు.

## మోత్కూరు చెరువుకు హద్దులు నిర్ణయించాలి



- అక్రమ కట్టడాలతో చెరువును కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ దారులు
- మామూళ్ల మత్తులతో పట్టించుకోని అధికారులు

**మోత్కూరు, మే 26 (నిఘా న్యూస్):** మోత్కూరు చెరువు హద్దులను నిర్ణయించి కంచె ఏర్పాటు చేయాలని,పెద్ద చెరువు ఎఫ్.టి.ఎల్,బఫర్ జోన్ లను గుర్తించి, హద్దులకు కంచె ఏర్పాటు చేయాలని బిజెపి మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి మోత్కూరు పెద్ద చెరువు విషయంలో వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలోని పెద్ద చెరువులో అక్రమ కట్టడాలు హద్దు అదుపు లేకుండా నిర్మిస్తున్నారని, రియల్ ఎస్టేట్ దారులు చెరువును కబ్జా చేస్తున్నా అధికారులు పట్టి పట్టనట్లు మామూళ్ల మత్తులో పడి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. చెరువులో అక్రమ కట్టడాలు కట్టడం వలన చెరువులో నీటి నిల్వలు తగ్గిపోయి భూగర్భ జలాలు అడుగంటడంతో పట్టణ ప్రజలకు బోరు బావుల్లో నీరు అడుగంటుతున్నాయని, ఆయకట్టు పొలాలకు సాగునీరు అందటం లేదని అన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో చెరువు మాయమయ్యే పరిస్థితి వస్తుందని,ప్రజలు తీవ్ర నీటి కష్టాలు ఎదుర్కొనక తప్పదని అన్నారు.దీనిపై వెంటనే అధికారులు స్పందించి చెరువు ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ హద్దులు నిర్ణయించి కంచ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా వెంటనే స్పందించారని, సూర్యాపేట ఇరిగేషన్ శాఖకు పంపించి విచారణ మాట్లాడుతానని హామీ ఇచ్చారని అన్నారు. ఆయన వెంట ఎస్.డి జలాల్ ఉన్నారు.

## చల్లాను కలిసిన కొండ్ర సంతోష్ కుమార్



**బాలాపూర్, మే26 (నిఘా న్యూస్):** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని ఆయన కార్యాలయంలో కొండ్ర సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ కమిటీ ధర్మకర్తగా నియమించిన సందర్భంగా కలిసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి, అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బైగళ్ల ఓంప్రకాష్, నాయకులు శేఖర్ రెడ్డి, స్వామి, దండు యాదయ్య బిక్షపతి పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

### అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు

### సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క భేటీ

**హైదరాబాద్,మే26(నిఘా న్యూస్):** ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్‌లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

### ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**న్యూఢిల్లీ,మే26(నిఘా న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు

### గ్రీవెన్స్ సెల్ కు సామాజిక కార్యకర్త పిర్యాదు



**సంగారెడ్డి, మే 26(నిఘా న్యూస్):** సంగారెడ్డి పట్టణంలో విలువైన ప్రభుత్వ భూముల్లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అనన్యాక్రా%శీ%తం చేస్తూ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని,స్థానిక మున్సిపల్ రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని సామాజిక కార్యకర్త డి. త్రివిక్రమ్ రావు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో బైపాస్ రోడ్డు సర్వే నెంబర్ 374లో దాదాపు 900 గజాల ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు.అధికారులు అక్రమంగా ఇంటి నంబర్లు కేటాయించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్నారని తెలిపారు. పట్టణంలో రాజకీయ పార్టీ నాయకుల అండతో కవిలాంటి ఇండ్లు లేకపోయినా, అధికారులు మామూళ్లు తీసుకొని అనుమతులు పొందు తున్నరని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నీరు పేదల ప్రయోజనల కోసం జీఓ తెస్తే ఆ జీవో నంబర్ 59 ప్రకారం స%శీ%పన్నులకు క్రమబద్దీకరణ చేశారాని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు. స్థానిక రాజకీయ నాయకులు తమ ప్రభుత్వం ఉందని ఏవరు పట్టించు కొరని కలెక్టర్‌కు నేను చెప్పుత అని తన ఉనికి కోసం ఆక్రమ నిర్మాణాలు చేపట్టు తున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.స్థానిక రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఈ నిర్మాణాలకు నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు జారీ చేశారని, వాటిని రద్దు చేసినప్పటికీ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టడమే నన్నారు.నిరుపేదలకు చెంద ల్సిన స్థలాలు కాడాలని కొరారు. కలెక్టర్ స్పందించి, సంగారెడ్డి తహసీల్దార్‌ను విచారణ చేయాలని ఆదేశించారు. విచారణ చేపట్టి అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.





దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి నిఘా దినపత్రిక ఎడిటర్ కడారి బాలేశం కుటుంబ సభ్యులు ఆలయానికి విచ్చేసి శ్రీకాళహస్తి తిరుపతి జిల్లా జర్నలిస్టుల బృందం నేతృత్వంలో బాలసుబ్రమణ్యం ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మృత్యుంజయ స్వామి వద్ద ఆలయ అర్చకులు వేద పండితులతో దీవెనలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

- తిరుపతి శ్రీకాళహస్తి, మే 26 (నిఘా న్యూస్):

## వరంగల్ డిఈఓ జ్యానేశ్వర్‌ని సస్పెండ్ చేయాలి

### డిఈఓ నిర్లక్ష్యంతో ఎస్ఎస్‌సి విద్యార్థి ఫెయిల్
### కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల ఫిర్యాదు



**వరంగల్, మే 26 (నిఘా న్యూస్):** ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామినేషన్ రిజల్ట్స్‌లో విద్యార్థిని భాషిక రవిత్రేణి తండ్రి పేరు రవి 20326 టిజి ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ దుగ్గొండిలో పదవ తరగతి క్లాస్ చదువుతూ. హాల్ టికెట్ నంబర్, 2511102954 సెంటర్ కోడ్ 11015, జెడ్ పిపిఎస్ఎస్ చేన్నారావు పేటలో ఎస్ఎస్‌సి బోర్డు ఎగ్జామ్స్ అల్ పేపర్స్ రాసింది. తీరా ఎగ్జామ్స్ రిజల్ట్స్ చూస్తే ఆన్లైన్‌లో ఏమి చూపించడం లేదు. స్టూడెంట్, పేరెంట్స్ తీవ్ర ఆవేదన చెందారు. 25-4-2025 డి ఈ ఓ ఆఫీస్ నుండి ఫోన్ చేసి మీరూ సోషల్ పేపర్ ఆబ్జెక్టివ్ పార్ట్ బి, మ్యాప్ మెయిన్ ఆన్సర్ షీట్‌కి కట్టలేదు అని చెప్పారు. 26-4-2025, డి ఈ ఓలో వివరణ ఇస్తూ నేనే అన్ని పేపర్స్ కట్టాను అని లేటర్ రాసి ఇచ్చింది. మళ్ళీ డిఈఓ ఆఫీస్ నుండి 8-5-2025, ఫోన్ చేసి అదే విషయం మీరు పేపర్స్ కట్టలేదు అని చెప్పారు. దీన్ని బట్టి చూస్తే అర్థం అవుతుంది, డిఈఓ, ఎమ్ఈఓ, ప్రిన్సిపాల్, ఎగ్జామ్స్ పర్యవేక్షణ అధికారి, ఎగ్జామ్ ఇన్విజిలేటర్, ఎంత నిర్లక్ష్యం వహించారు విద్యార్థుల పట్ల అర్థమవుతుంది. ఎక్కడైనా స్టూడెంట్ ఎగ్జామ్ సెంటర్ నుండి సోషల్ పార్ట్ బి మ్యాప్ గాని బయటికి తీసుకుపోయే అవకాశం ఉందా. లేదా కింద పడేసే అవకాశం ఉందా. ఇన్విజిలేటర్ అన్ని చూసుకొని సబ్మిట్ చేస్తారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక విద్యార్థి టెన్త్ క్లాస్ ఫెయిల్ అయింది. కావున పై విషయంపై పూర్తి స్థాయి విచారణ చేసి, డిఈఓ, ఎమ్ఈఓలను బాధ్యులు చేస్తూ సస్పెండ్ చేయాలని టిఎస్ఎఫ్ బిఎస్ఎఫ్ టిజివిపి, ఎబిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. ఫిర్యాదు చేసిన వారిలో. కన్నం సునిల్ మేడ రంజిత్, కాడపాక రాజేందర్, బొట్ల నరేష్, శనిగరపు రాజేంద్రప్రసాద్, ఒంటేరు చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడిన ఖమ్మం సబ్ రిజిస్ట్రార్



**ఖమ్మం, మే 26 (నిఘా న్యూస్):** ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ అరుణను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలవేసి నేరుగా పట్టుకున్నారు. రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా రూ.యాభై వేలు డిమాండ్ చేసింది. దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ను ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ. 30 వేలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా రూ.30 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్ పి వై.రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై ఖమ్మం రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.

# కరోనాతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం

- తెలంగాణాలో రెండు కేసులు
- లక్షణాలుంటే పరీక్షలు చేయించు కోండి
- భయపడాల్సిన పనిలేదంటూ అభయం






**సికింద్రాబాద్, మే 26 (నిఘా న్యూస్):** కరోనా కేసులు మరోసారి నమోదవుతుండడంతో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ప్రస్తుతం వెలుగుచూస్తున్న కరోనా వేరియంట్ పెద్ద ప్రమాదకారి కాకపోయినప్పటికీ ముందు జాగ్రత చర్యగా అనుమానిత లక్షణాలుంటే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పటికే నగరంలో రెండు పాజిటివ్ కేసులు నమోదవడంతో అనుమానితులకు పరీక్షలు జరిపేందుకు వైద్యాధికారులు చర్యలు చేపట్టారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నమోదైన కరోనా కేసును దృష్టిలో పెట్టుకుని జిల్లా పరిధిలో మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిలో జనరల్ కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో ఇప్పటికే గాంధీ ఆసుపత్రిలో కరోనా పరీక్షలు జరుపుతుండగా, మరో ఐదు,ఆరు కొవిడ్ టెస్ట్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ప్రస్తుతం జిల్లా పరిధిలో ఎలాంటి కరోనా కేసులు నమోదు కాలేదని, పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికపప్పుడు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో కొండాపూర్ జిల్లా ఆసుపత్రి తో పాటు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో కరోనా పరీక్షలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లా పరిధిలో ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదని, కేసుల ఆధారంగా కొవిడ్ టెస్ట్ కేంద్రాలను పెంచుతామన్నారు.

**అనుమానాస్పద లక్షణాలుంటే..**

అక్కడక్కడ నమోదవుతున్న కరోనా కేసులతో భయపడాల్సిన పనిలేదంటున్నారు. వైద్యనిపుణులు. అయితే వైరస్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులపై కొంత ప్రభావం చూపే అవకాశమున్నందున ఆ రోగులు జాగ్రతలు పాటించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. అంతేకాకుండా కొవిడ్ అనుమానిత లక్షణాలున్నవారు ముందు జాగ్రత్త చర్యగా కరోనా పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎవరికైనా పాజిటివ్ అని నిర్ధారణ జరిగితే వెంటనే వారు స్వీయ ఐసొలేషన్ పాటిస్తూ వైద్యులు సూచించిన మందులు వాడాలని చెబుతున్నారు.

**కొవిడ్ కమిటీ ఏర్పాటు కు రంగం సిద్ధం చేస్తూ..**

కొవిడ్ కేసుల వ్యాప్తి నేపథ్యంలో గాంధీ ఆసుపత్రి పాలన యంత్రాంగం అప్రమతంగా ఉన్నదని సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో కొవిడ్ కేసులను ఎదుర్కోవడానికి 10 మంది వైద్య నిపుణులతో ప్రత్యేక కొవిడ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు.

అలాగే 60 బెడ్లతో కూడిన 3 కరోనా వార్డులను సిద్ధం చేశామని చెప్పారు. ఇందులో అత్యవసర రోగుల కోసం 15 బెడ్లతో స్పెషల్ వార్డును ఎమర్జెన్సీ విభాగం వెనక ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కొవిడ్ నిబంధనలు పాటించాలని ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. కొవిడ్ కమిటీ చైర్మన్‌గా సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, నోడల్ ఆఫీసర్‌గా జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ ఎల్.సునీల్ కుమార్ వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కే.సునీల్ కుమార్, ఆర్ఎంవో-1 డాక్టర్ శేషాద్రి, పల్మనాలజీ హెచ్‌వోడీ డాక్టర్ కృష్ణమూర్తి, అనిస్థీషియా హెచ్‌వోడీ ఆవుల మురళీధర్, పీడియాట్రిక్ హెచ్‌వోడీ డాక్టర్ వాసుదేవ్, గైనకాలజీ హెచ్‌వోడీ డాక్టర్ రాధా, మైక్రో బయాలజీ హెచ్‌వోడీ డాక్టర్ పూజ, డ్యూటీ ఆర్ఎంవో, పీజీ వైద్యులు ఉన్నారు. కొవిడ్ పాజిటివ్ బాధితులు గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన పరిస్థితుల్లో వారికి అందించే అత్యవసర వైద్యం, తదితర వసతులపై ఈ కమిటీ ఎప్పటికప్పుడు సమావేశమై నిర్ణయాలు తీసుకుంటుందని డిప్యూటీ డాక్టర్ కే సునీల్ కుమార్ తెలిపారు.

### భారత్‌లో పెరుగుతున్న కరోనా కేసులు, ఇద్దరు మృతి

- ఢిల్లీ, మహారాష్ట్ర, కర్నాటక, కేరళలో అత్యధిక కేసులు
- తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లోనూ కేసులు నమోదు
- కేరళలో 273 కరోనా యాక్టివ్ కేసులు
- తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56, ఢిల్లీలో 23..
- కర్నాటకలో 36 యాక్టివ్ కేసులు నమోదు
- మహారాష్ట్ర థానేలో కొవిడ్‌తో 21ఏళ్ల యువకుడు మృతి
- బెంగళూరులో కరోనాతో 84 ఏళ్ల వృద్ధుడు మృతి.

## ఏన్‌కౌంటర్ మూతురాలి దేహాన్ని అప్పగించండి

- మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలి
- శవాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం
- షాద్‌నగర్‌లో ప్రజా సంఘాల నాయకుల మీడియా సమావేశం



**షాద్నగర్, మే 26 (నిఘా న్యూస్):** ఈ నెల 21 తేదీన జరిగిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ ఎన్కౌంటర్ లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని కేశంపేట మండలం వేముల్ నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి, (భూమిక) మృతదేహంతో పాటు ఎన్కౌంటర్‌లో మృతి చెందిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు సంబంధించిన వారి మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలని షాద్ నగర్ పట్టణంలో ప్రజాసంఘాలు పౌర హక్కుల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తిరుమలయ్య కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు అర్జునప్ప పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రవీంద్రనాథ్ తదితరులు మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్ పోలీసులు విజయలక్ష్మి మృతదేహాన్ని బంధుమిత్రులకు అప్ప చెప్పకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చాలా క్రూరంగా వ్యవహరిస్తున్నాయనీ శవాల పట్ల పాటించాల్సిన కనీస మర్యాదను, బాధ్యతను కూడా పాటించట్లేదని నాలుగు రోజులుగా శవాల కోసం బంధుమిత్రులు హాస్పిటల్ చుట్టూ పడిగాపులు కాస్తూ ఉంటే ఛత్తీస్ ఘడ్ పోలీసులు వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారు. అంబులెన్స్ డ్రైవర్లను బెదిరిస్తూ వారి వాహనాలను సీజ్ చేస్తామని, వారి లైసెన్సులను రద్దు చేస్తామని బెదిరిస్తూ ఉన్నారు. నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాత బాడీలను 24 వ తేదీన ఇస్తాం అంటూ కాలం గడుపుతూ ఒక్కోసారి ఒక్కో కారణం చూపి వాయిదా వేస్తున్నారు. మరోవైపు బంధువులను బెదిరించి ఆంధ్ర, ప్రదేశ్ తెలంగాణలకు శవాలను తీసుకెళ్తే శాంతి భద్రత సమస్య తలెత్తుతుందని కాబట్టి వాటిని ఇక్కడే ఖననం చేసుకోండి అని చెబుతున్నారు. మార్చురీలో ఉన్నటువంటి శవాలు ఏ రకమైన జాగ్రత్తలు తీసుకోనందువల్ల అవి పూర్తిగా కుళ్ళిపోయిన పరిస్థితికి చేరుకున్నాయి.

ఇప్పటి వరకూ శవాలను అప్పజెప్తారని వేచి చూసిన బంధుమిత్రులకు నిరాశే ఎదురయింది. శవాలన్నిటిని మార్చురీలో గుట్టగా పడవేసి సిబ్బంది అందరూ ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. “మాకు శవాలను అప్ప జెప్పండి, హైకోర్టు ఆర్డర్ కూడా ఉంది” అని ఎస్పీ ని అడిగితే ఆయన హైకోర్టు ఆర్డర్ ను చెత్త కాగితం లాగా పక్కన పడవేసి “ఇక్కడే మృత దేహాలను ఖననం చేసుకోండి” అంతకంటే మార్గం లేదని చెబుతున్నారూ ఇవి అన్నీ ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయి. ఛత్తీస్ ఘడ్ డీజీపీకి ఢిల్లీ నుంచి హెూంశాఖ ఆదేశాలు ఇచ్చి ఉండాలి. డీజీపీ ఆదేశాలతోనే ఎస్పీ ఇలా వ్యవహరించే అవకాశం ఉంది. ఇలా జరగకుండా ఎస్పీ ఈ విధంగా వ్యవహరించే ధైర్యం చెయ్యలేదని కావాలనే ఉద్దేశంతో ఇలా ఇబ్బందులకు గురి చెయ్యడం సరైంది కాదని అన్నారు.

## రాజేంద్రనగర్‌లో బెల్లి లలిత 26వ వర్ధంతి

**రాజేంద్రనగర్, మే26 (నిఘా న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమకారిణి తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ చౌరస్తా డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గుట్టంపల్లీ శామ్యూల్ రాజ్ అద్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా గుట్టంపల్లీ శామ్యూల్ రాజ్ మాట్లాడుతూ స్పిన్నింగ్ మిల్లులో కార్మికురాలిగా పనిచేస్తూ కార్మికుల సమస్యల మీద త్రాగే నీటి కోసం, గుట్కా నిషేధం చేయాలని, తన పాటలతో ప్రజలను చైతన్యం వంతం చేసిన పోరాట యోధురాలని కొనియాడారు. ఉధ్యమకారిని 17 ముక్కలుగా నరికి చంపి ఒక్కో భాగం ఒక్కో బావిలో పడేయడం దుర్మార్గం చర్య అని శామ్యూల్ రాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్య ఓర్వలేని అభివృద్ధి నిరోధక పాలకుల ప్రమేయం లేకుండానే జరిగిందా అని అనుమానం కలిగిస్తున్నదని అన్నారు. పేదలకు పేదల నుంచి మంచి చేసే వారిని అణగ దొక్కడం, అంత మొందించడం భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకుల పాలనలో జరగడం శోచనీయమని అయన దుయ్యాబట్టారు. ప్రజలు పాలకుల కుట్రలను, దోపిడీని తెలుసుకొని ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మంత్రి చంద్రశేఖర్, ఎం.మహేష్, ఎద్దు సుందర్రావు, షాబాద్ రవి, మక్తల్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసి ఉద్యమానికి...
# ఆల్ ఇండియా ఎంప్లాయిస్ ఫెడరేషన్ మద్దతు




**చింతూరు, మే26 (నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో, టీఏసిని ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టాన్ని చేసి, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు స్థానిక ఆదివాసి లేకే కేటాయించాలని, మెగా డీఎస్సీ లో ఏజెన్సీ పోస్టను మినహాయించి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 13రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీడీఏల వద్ద రిలే నిరాహార దీక్షలతో అవిశ్రాంత ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఉద్యమాలకు ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం సెంట్రల్ ఆర్గనైజర్ కామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మడివి నెహ్రూ, ప్రధాన కార్యదర్శి, కారం దారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోంది ప్రసాద్ చింతూరు ఐటిడిఏ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని పూల మాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా చింతూరు ఐటిడిఎ, పిఒ అపూర్వ భరత్ సందర్శించారు. ఈ సందర్బంగా మడివి నెహ్రూ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన హక్కులను రాజ్యాంగబద్ధంగా సాధించుకునేందుకు ఆదివాసి నవతరం పిడికిలి బిగించిందని, తొలితరం తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా ఆదివాసీలకు దక్కిన ఆదివాసి ప్రాంత ఉద్యోగాలు గౌరవ సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు కారణంగా యావత్ ఆదివాసి సమాజం ఆందోళనకు గురైందని. ఆదివాసీలకు ఉద్యోగ హక్కులు అందడం ఎంత ముఖ్యమో తెలుగుదేశం ప్రభుత్వ విధాన నిర్ణయం పునరుద్ధరించడం ఈతరం తెలుగు దేశం ప్రభుత్వానికి అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎలక్షన్లలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఆలస్యంగానైనా సరే టీఏసిని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టిఎసి సభ్యులు ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ, వెంటనే సమావేశమై ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి. మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ నేత్రుత్వంలో ఎటపాక మండల ఛైర్మెన్ ఆధ్వర్యంలో ఈ దీక్షలు జరిగాయి. విఆర్ పురం జడ్పిటిసి వాల్ల రంగా రెడ్డి, మట్టపల్లి సర్పంచి పిట్టా రామారావు, చింత రేగుపల్లి పెస కమిటీ ఉపాధ్యక్షులు కోటం జయరాజు, ఎఎస్‌పి సీనియర్ నాయకులు సున్నం కన్నారావు దంపతులు సందర్శించారు. ఈ దీక్షల్లో మడివి సాయి, సోడి అర్జున్, వీసాల శ్రీలక్ష్మి, మడివి నవ్య, కారం చందన సాయి ప్రియ, కుంజా లక్ష్మీ అశ్లేష, మడివి గురుత్వ సమంద సింగ్, తాటి మోక్ష త్రయంబిక, మడివి సూక్ష్మ సరంద సింగ్, కారం జోష్నా సాయి ప్రేమికలు పాల్గొన్నారు.

# సమాజంలో గురు శిష్య బంధం పవిత్రమైనది



### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**సంగారెడ్డి, మే 26(నిఘా న్యూస్):** దేశ సంస్కృతి సంపాదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా ఉన్నాయాని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. కంది ఐఐటి కల్చరల్ ఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కల్చరల్ ఫెస్ట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సంప్ర దాయాలలోనే సమాఖ్య విధానం, ధర్మం, ఉందన్నారు. గురువు దీపం లాంటి వారు అని, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గురు శిష్య బంధం మన సంస్కృతి లో ఉందని తెలిపారు. భారత దేశం ఐదు వేల సంవత్సరాల చరిత్ర కల్గి ఉందని తెలిపారు. కల్చర్ ఫెస్ట్ అనేది ఒక ఉద్యమంగా కొనసాగుతుందన్నారు.

భారత దశ సాంప్రదాయాల్లో కుటుంబ పెద్దలను, గురువులను గౌరవించే పద్ధతి ఉందన్నారు. ఈ ఫెస్ట్‌లో 240మంది కళాకారులు పాల్గొంటున్నారని, దేశ వ్యాప్తంగా వివిధ కళలో ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భారతదేశం అనేది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, వైవిధ్యభరితమైన సంస్కృతుల కలయికగా నిలిచిందనీ భారతీయ సంస్కృతి అనేది అనేక మతాలు, భాషలు, వర్ణాలు, కులాలు, ప్రాంతాలు కలిసిన సమ్మేళనం అని అన్నారు. భారతదేశంలోని ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అయినప్పటికీ, ఈ వైవిధ్యాన్ని ఏకత్వంగా మలచిన గొప్పతనం భారతీయ సంస్కృతిలో ఉందనీ పేర్కొన్నారు. కరీంనగర్‌లో తాను మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న కాలంలో కూచిపూడి నృత్యాన్ని నేర్చుకున్నానని తెలిపారు.

నేర్చుకున్న కూచిపూడి నృత్యం ద్వారా తాను ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండే స్వభావాన్ని అలవర్చుకునన్నారు. శాస్త్రీయ, సాంస్కృతిక విలువల ద్వారా గురువుకి, దేవుడికి, భూమాతకు కృతజ్ఞత తెలుపుకునే అవకాశం పరోక్షంగానే కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీ.ఎస్.మూర్తి, పద్మవిభూషణ్ పండిట్ హరి ప్రసాద్ చౌరాసియా, పద్మభూషణ్ డాక్టర్ రాజ్యంలతో పాటు 200మంది సంగీత ప్రముఖులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com